# పరిపూర్ణము చేయబడిన ప్రేమ

## Love Made Complete

## ఉపోద్ఘాతము

ఈ పాఠము, మొదటి యోహాను పత్రిక చదువుట కొరకు "గ్రహీతలకు ఏమి తెలుసో అది మనము తెలిసికొనుటకు" అవసరమైన ఇతర అంశములను గూర్చినది. అతడు "ప్రియులకు" ఇలా చెప్పినాడు "మీరు సత్యమెరుగని వారైనందున నేను వ్రాయలేదు గాని, మీరు దానిని ఎరిగి యున్నందునను, ఏ అబద్ధమును సత్యసంబంధ మైనది కాదని ఎరిగియున్నందునను వ్రాయు చున్నాను" 1 యోహాను 2:18, 20, 21, 27. మొదటి పాఠమునందు వారికి బోధింపబడిన అనేక అంశములను మనము గమనించియున్నాము. ఇది వారి అధ్యయనపు పాఠ్య ప్రణాళిక యొక్క సంపూర్ణ జాబితా కాదు. వారికి ఇంకా బోధింపవలసిన అవసరం లేదని యోహాను అనుకొన్నాడు. అతడు చెప్పిన అనేక అంశములను అతడు మరల వారికి బోధించలేదు; కాబట్టి ఈ తత్వములు వారికి ముందే తెలుసు, కాబట్టి వారికేమి తెలుసో దానిని గూర్చి మనము కొంత అవగాహన కలిగియుండవలెను. ఈ అవగాహన, యోహాను పత్రికల నుండి క్రైస్తవులు ఏమి తెలిసికొనవలెనని యేసు కోరుచున్నాడో దానిని మనము సరిగా అర్థము చేసికొనుటకు సహాయపడుతుంది.

రెండు మరియు మూడవ పాఠములనందు "జీవవాక్యము" మరియు "వెలుగులో నడచుటను" గూర్చి మనము అధ్యయనము చేసియున్నాము. రెండు వేదాంతములను గూర్చి సరైన అవగాహన లేకుండ 1 యోహాను 1:1-10 యొక్క అర్థమును, మనము అర్థము చేసికొనలేము. తన సృష్టి కొరకైన దేవుని ఉద్దేశము ఒక క్రైస్తవునిలో జీవవాక్యము నాటబడుట ద్వారా నెరవేర్చబడినది (యాకోబు 1:21). మానవులముగా మన జీవిత ములను గూర్చిన సత్యము ప్రకారము "మనలను" మనము అభివృద్ధిపరచు కొనుటకు "క్రీస్తు నందలి" దేవుని కృప క్రైస్తవులు వెలుగులో నడచునట్లు అనుమతిస్తుంది. యేసుక్రీస్తు తన తండ్రి చిత్తమును నెరవేర్చుటకు నరావతారిగా వచ్చుట వలన రెండు వేదాంతములు క్రైస్తవుల చేత ఆనందించబడుచున్నవి ( యోహాను 1:17; 5:30; 1 యోహాను 2:1-3).

## పాఠము

క్రైస్తవులు ఇంతకు ముందే ఎరిగిన మరొక అంశమును యోహాను 1 యోహాను 2:5లో పరిచయము చేసినాడు (గ్రీకు oida-ఎరిగియుండుట). మన క్రొత్త జన్మల క్రమమునందు మనము దేవుని ప్రేమను గూర్చిన జ్ఞానమును పొందియున్నాము. యోహాను రచనలలో ప్రేమ తరచుగా కనుగొనబడుతుంది; అయినప్పటికి, ఇక్కడ తడు "ఆయన వాక్యము ఎవడు గైకొనునో వానిలో దేవుని ప్రేమ నిజముగా పరిపూర్ణ మాయెను" అని వ్రాసినాడు. ఈ ఆజ్ఞాపూర్వకమైన వాక్యము ప్రత్యక్షముగా క్రొత్త నిబంధనకు సంబంధించి ఉన్నది (హెబ్రీ. 10:16). క్రైస్తవులు "దేవుని ప్రేమ"ను పూర్తిగా అర్థము చేసికొనవలసిన అవసరమున్నది మరియు తరువాత మనము, ఆయన "దైవ స్వభావము" యొక్క యోగ్యత మనలో ఎలా పరిపూర్ణము చేయబడినదో తెలిసి కొనవలసిన అవసరంఉన్నది. (2 పేతురు 1:4; 1 యోహాను 4:8, 12). మనము యాకోబు మొదటి భాగము ఆరు, ఏడు పాఠములయందు క్రైస్తవుల విశ్వాసము ఎలా "పరిపూర్ణము చేయబడినదో" తెలిసికొని యున్నాము. దయచేసి యాకోబు 2:20-26 చదవండి. "పరిపూర్ణముచేయబడినది" అను మాట 1 యోహాను 4:12, 18 మరియు యాకోబు 2:22 నందు teleioo అను గ్రీకు మాట నుండి తర్జుమా చేయబడినది. దాని అర్థము "ముగించుట, నెరవేర్చుట - ప్రవర్తనయందు పరిపూర్ణము చేయుట," "ప్రతి క్రైస్తవునిలోను విశ్వాస ప్రేమలు ప్రవర్తనయందు పరిపూర్ణము చేయుట." ప్రతి క్రైస్తవునిలోను విశ్వాస ప్రేమలు పరిపూర్ణము చేయబడతాయి; లేనిచో ఆత్మీయ వికాసము ఉండదు. యేసు "కొండ మీద ప్రసంగములు"గా మత్తయి వేటిని సూచించినాడో ఆ ఎనిమిది ఉద్రేక వైఖరులు, విశ్వాస ప్రేమలయందు వేరుపారి ఉన్నవి. మత్తయి 7:24-27లో యేసు ఉపమానములో శిల నిర్మాణము "బండమీద తన ఇల్లు కట్టుకొనిన బుద్ధిమంతుని"కి, సంబంధించి ఉంటుంది.

ఇతర ఆరోగ్యకరమైన ఉద్రేక వైఖరుల అభివృద్ధి కొరకు ప్రేమ ఎలా మన పునాది, ఆధారమవుతుందో తెలిసికొనుటకు క్రైస్తవులు మూడు నేర్చుకొను పద్ధతులను మనమర్థముచేసి కొనవలెను (మత్తయి 5:3-10). ప్రేమను గూర్చి దేవుని వాక్యము నుండి ఏమి నేర్చుకొన్నామో మన మనస్సులలో దానిని విని నేర్చుకొంటాము, మన హృదయములలో విశ్వసిస్తాము. అపొస్తలుడైన పౌలు "విశ్వసించుట ద్వారా నీతి" అను అంశమును బోధించుచుండగా ఈ అంతర్గతము చేయు క్రమమును వివరించి నాడు. రోమా 10:6-10 చూడండి. యేసు తన బోధలలోను, ప్రవర్తనలోను బయలు పరచిన ప్రేమ యొక్క దైవలక్షణమును గూర్చి మనము చదువు దానియందు క్రైస్తవులు విశ్వాసము కలిగి యుంటారు. ఇవి జీవ నియమములు (1 యోహాను 1:1-4). యోహాను తన పత్రిక గ్రహీతలకు ఈ సందేశమును అందించినాడు. ప్రేమ మన హృదయములలో అంతర్గతము చేయబడినది. మన అంతరంగ పురుషుని యొక్క హృదయము, ప్రతి వ్యక్తి "ఆత్మ" యొక్క ప్రధాన సామర్థ్యమైయున్నది. ప్రేమను గూర్చి మనకున్న విశ్వా సమును మనమభ్యసించుచుండగా అంతర్గతమగు క్రమము జరుగుతుంది. నేర్చుకొను మూడవ స్థాయిలోనికి మనము చేరినప్పుడు మనము మారతాము. దీనినే పరిశుద్ధపరచబడుట లేక ఆత్మీయ ఎదుగుదల అంటారు. ఆయన బోధలను పరిశీలించమని లేక ప్రత్నించ మని యేసు మనను ప్రశ్నిస్తున్నాడు (యోహాను 7:16,

17). "నా బోధలు ప్రయత్నించు అవి పనిచేస్తాయని నీవు తెలిసికొంటావు" అనేది ఆయన సవాలు (ప్రశ్న). యేసు బోధలు ప్రయత్నించుటకు విశ్వాసము కావలెను.

"దేవుడు ప్రేమా స్వరూపి"లో వలె ప్రేమ అను మాట "agape" అను గ్రీకుమాట నుండి తర్జుమా చేయబడినది(1 యోహాను 4:16). ప్రేమకు గ్రీకు క్రియా పదము agapoo. దాని అర్థము "అది చేయుట" క్రియా పదము యోహాను చేత తరచుగా వాడబడినది. అది విశ్వాసముతో కలిసి ఉంటుండగా, ప్రేమ మనలో ఉత్కృష్టమవుట కొరకు మనము ప్రేమను అభ్యసింపవలెను. అది ఈ విధముగా పని జేస్తుంది. "ఆయన కుమారుడైన యేసుక్రీస్తు నామమును నమ్ముకొని, ఆయన మనకు ఆజ్ఞ నిచ్చిన ప్రకారముగా ఒకనినొకడు ప్రేమింపవలెననునదియే. ఆయన ఆజ్ఞలు గైకొనువాడు ఆయన యందు నిలిచి ఉండును, ఆయన వాని యందు నిలిచి యుండును" 1 యోహాను 3:23, 24 అని దేవుడు క్రైస్తవులకు ఆజ్ఞాపించినాడు. "ఆజ్ఞ" అనుట ద్వారా యోహాను భావమేమిటో మనము ఎరుగవలసిన అవసరం ఉన్నది. దీనికి గ్రీకు మాట "entole" అది ఉత్తరువు, ఆధీనము, ధర్మ నియమమును తెలుపుతుంది. రోమా 16:26 మరియు 1 కొరింథీ. 7:6లో "ఆజ్ఞ"గా తర్జుమా చేయబడిన "epitage" అను మాటకు ఈ గ్రీకు మాట భిన్నముగా ఉన్నది. యోహాను వాడిన ఆజ్ఞ అను మాటను సైనిక ఆజ్ఞ పదముగా ఆలోచించకూడదు. యోహాను వాడుక క్రీడా శిక్షకుని ఆజ్ఞ వర్గములో చెందుతుంది. ఉదాహరణకు, క్రీడాశిక్షకుడిలా చెప్పవచ్చును, "ప్రతి రోజు రెండు గంటలు సాధన చేయమని నేను మిమ్మును ఆజ్ఞాపిస్తున్నాను." ఆజ్ఞ యొక్క ఉద్దేశము మనమేమి పట్టుకోవాలనుకొంటామో దానిని సాధించుట. చెప్పబడిన సాధన/అభ్యాసము ఆజ్ఞ ఇచ్చిన వానిని బలపరచుట కొరకైనది.

> *మనము దేవుని ప్రేమించుచు ఆయన ఆజ్ఞలను నెరవేర్చువారమైతిమా దేవుని పిల్లలను ప్రేమించు చున్నామని దీనివలననే యెరుగుదుము. మనమాయన ఆజ్ఞలు గైకొనుటయే దేవుని ప్రేమించుట, ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు. దేవుని మూలముగా పుట్టిన వారందరును లోకమును జయించుదురు. లోకమును జయించిన విజయము మన విశ్వాసమే. యేసు దేవుని కుమారుడని నమ్మువాడు తప్ప లోకమును జయించువాడు మరి ఎవడు?* 1 యోహాను 5:2-5

క్రైస్తవులలో ప్రేమ యొక్క దైవ స్వభావమును" అభివృద్ధి పరచుకొను క్రమమును గూర్చి మనమర్థము చేసికొనతగినది, దేవుడు మనము ఒకరినొకరు ప్రేమించుకొన వలెనని ఆజ్ఞాపించి నాడనునది. మరో విధముగా, దానిలో ఆయన ఆజ్ఞను అభ్యసించుటకు దేవుడు "హృదయములో నేర్చుకొనుట" అను ఒక క్షేత్రమును ప్రత్యేకపరచినాడు. ఆజ్ఞాపింపబడిన అభ్యాసము, ఇతర వ్యక్తిని ప్రేమించుటకు తీర్మానించుకొనుట. ఇది సూత్రముపై ఆధారపబడిన వివేకవంతమైన నిర్ణయము. ఇది ఉద్రేక పూరితమైన నిర్ణయముకాదు. మనము మన మనస్సులలో దానిని చేయు టకు లేక చేయకుండుటకు నిర్ణయించుకొనవచ్చును. పైన చెప్పిన సందర్భములో యోహాను మనస్సులో సంఘ సభ్యులు ఉన్నారు. సంఘములో తోటి సభ్యులందరిని వివక్షత లేకుండ ప్రేమించుటకు క్రైస్తవులు ఆజ్ఞకు విధేయులవుతారు (యాకోబు 2:1-4). ఈ అభ్యాసమునందు క్రియా పదమైన ప్రేమ, నామవాచకమవుతుంది, మనలో ప్రేమ అవుతుంది. అయితే, ఈ అభ్యా సమునందు విజయవంతమైన అభివృద్ధిని నిర్ణయించుటకు షరతులున్నవి. ఒక షరతు, దేవుని శ్రేష్టమైన ప్రేమను అభ్యసించుటకు ఆజ్ఞను అంగీకరించుట కొరకు మన ఉద్దేశమును గూర్చినది. మన ఉద్దేశములు, స్పష్టముగా కనిపించు లాభములను ఎదురుచూడ కుండ స్వేచ్ఛగా ఉండవలెను (1 కొరింథీ. 13:1-3; 1 యోహాను 4:9, 10). ప్రేమ నభ్యసించుట కొరకైన మన ఉద్దేశము, ఇతర వ్యక్తుల భౌతిక లేక ఆత్మీయ ప్రయోజనముల కొరకు అతని లేక ఆమె అవ సరతలలో సహాయపడుట (1 యోహాను 3:17, 18). మరొక ప్రక్క క్రైస్తవులు ప్రయోజనకరమైనవి చేస్తారు. మనము ప్రేమ అవుతాము (2 కొరింథీ. 9:15).

ఇందుకే మన ప్రియమైన తండ్రి "దేవుని ప్రేమించువాడు తన సహోదరునికూడ ప్రేమింప వలెను" 1 యోహాను 4:21 అను ఆజ్ఞను ఇచ్చియున్నాడు. మనము దేవుని ప్రేమిస్తాము ఎందుకంటె, ఆయన "దేవుని ప్రేమించు వారికి... సమస్తము సమకూడి జరిగించుచున్నాడు" రోమా 8:28. క్రైస్తవులు దేవుని పిల్లలను ప్రేమిస్తారు ఎందుకంటె, ఆయన వారిని ప్రేమిస్తున్నాడని వారికి తెలుసు మరియు మనము "ఆదామునందు క్రీస్తునందు" జీవిస్తూ ఉండగా మన అవసరతలలో వారు మనకు సహకారులుగా ఉండాలని అనుకొంటాము. ప్రజలు ఎవరిని ప్రేమిస్తారు? దేవుడిచ్చిన మన అవసరతల కొరకు సంతృప్తిని పొంది, నిర్వహించుటకు మనకు సహాయపడు వ్యక్తులను మనము ప్రేమిస్తాము. మనము మన తలిదండ్రులను ప్రేమిస్తాము. దేవుడు మన భౌతికభద్రత కొరకు మరియు మన అంతరంగ పురుషుని అవసరతలైన "మెప్పు, ఘనత, మహిమ" (1 పేతురు 1:7) కొరకు సమస్తము సమకూడి జరిగించుచున్నాడని మనము నమ్మి నప్పుడు మనము దేవుని ప్రేమిస్తాము. "ఆదామునందు" ఉండగా మన ఆత్మల అవసరతల కొరకు క్రైస్తవులు పూర్తి సంతృప్తి పొందరు, కాని మనము నిరీక్షణ కలిగి ఉంటాము.

"క్రీస్తుకు వెలుపల ఉన్న" పరిపక్వత చెందిన మనుష్యులు దేవుడిచ్చిన వారి అవసరతల కొరకు తృప్తిని "లోక రాజ్యము"నందు వెదకుతారు. 1 యోహాను 2:15-17 చూడండి. లోకము గతించిపోవుచున్నందున వారి భౌతిక మరణము తరువాత వారికి నిరీక్షణ లేదు. వారు లోక విష యములను ప్రేమించుట అభ్యసిస్తారు; అయినప్పటికి, వారు శాశ్వత తృప్తి పొందరు లేక వారి మరణానంతరము కొద్దిపాటి నిరీక్షణ కూడ కలిగి ఉండరు. వారు కల్పనా అభ్యాసములను ప్రయత్నిస్తారు; అయినప్పటికి వారు, ఎందుకుసృజింపబడినారు అను దానిని గూర్చిన సత్యము అర్థము కానందున, దురాశ, నడిపించుశక్తిగా అభివృద్ధి చెందుతుంది. దురాశ సంతృప్తిపరచబడ

నేరదు. "జీవితమును గూర్చిన సత్యము" లేకుండ మన సహజ అవసరతల కొరకు తృప్తిని వెదకు అభ్యాసము, దురాశ అభివృద్ధి చెందుటకు నడిపిస్తుంది. దురాశ లోక ప్రజలను నడిపించు బలమైన శక్తి.

క్రైస్తవుల నడవడికలో అంతర్గతమైన నాణ్యమైన ప్రేమ దేవుని యొద్ద నుండి వచ్చినది (1 యోహాను 4:7). కాబట్టి అది "ఒకరి యెడల ఒకరును (సంఘములో) మనుష్యులందరి యెడలను" 1 థెస్స. 3:12-13 అభివృద్ధిపొంది వర్ధిల్లుచున్నది. పౌలు కొరింథీయులకు "మెలుకవగా ఉండుడి, విశ్వాసమునందు నిలకడగా ఉండుడి, పౌరుషము గలవారై యుండుడి, బలవంతులై యుండుడి; మీరు చేయు కార్యము లన్నియు ప్రేమతో చేయుడి" 1 కొరింథీ. 16:13, 14 అని వ్రాసినప్పుడు, మన ప్రేమ అభివృద్ధి కొరకు నేర్చుకొను క్షేత్రమును పౌలు విశాలపరచి ఉండవచ్చును. యేసు "నీ పొరుగువాని ప్రేమించి, నీ శత్రువుని ద్వేషించుమని చెప్పబడిన మాట మీరువిన్నారు గదా; నేను మీతో చెప్పిన దేమనగా, మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి" మత్తయి 5:43, 44 అని చెప్పినప్పుడు, "ప్రేమయై ఉండుటకు" ప్రణాళికను అభ్యసించు క్రైస్తవుల కొరకు యేసు ఖచ్చితముగా "గీత గీచినాడు." "ప్రేమ పరిపూర్ణమైన" వారిలో బహుబలసంపన్నమైన ప్రవర్తన ఉంది. "మన యెడల దేవునికి ఉన్న ప్రేమను మనమెరిగినవారమై దాని నమ్ముకొని యున్నాము; దేవుడు ప్రేమా స్వరూపియైయున్నాడు; ప్రేమ యందు నిలిచియుండు వాడు దేవునియందు నిలిచియున్నాడు, దేవుడు వానియందు నిలిచి యున్నాడు. తీర్పు దినమందు మనకు ధైర్యము కలుగునట్లు దీని వలన ప్రేమ మనలో పరిపూర్ణము చేయబడియున్నది; ఏలయనగా ఆయన ఎట్టి వాడైయున్నాడో మనము కూడ ఈ లోకములో అట్టి వారమైయున్నాము" 1 యోహాను 4:16, 17. ఈ ప్రకటన క్రైస్తవుల ఆత్మీయ అభివృద్ధి "గీతకు పైన" ఉన్నది.

క్రైస్తవుని శీలము, వ్యక్తిత్వము "జీవనియమముల" పై నిర్మింపబడతాయి. యేసు తన కొండ మీద ప్రసంగములో ఈ నియమములను బోధించినాడు. ఈ జీవ సూత్రములు క్రైస్తవులు స్థిరముగా ఉండుటకు ధైర్యమునిస్తాయి మరియు మన "విశ్వాస పరీక్ష"లో మన మెదుర్కొను శ్రమలయందు మనమెదుగునట్లు చేస్తాయి (యాకోబు 1:2-4; 1 పేతురు 1:6-9). యోహాను "ప్రేమలో భయముండదు; అంతేకాదు; పరిపూర్ణ ప్రేమ భయమును వెళ్ళగొట్టును; భయము దండనతో కూడినది; భయపడువాడు ప్రేమయందు పరిపూర్ణము చేయబడినవాడు కాడు" 1 యోహాను 4:18 అని రూఢిగా చెప్పినాడు. దేవుని నుండి దాగుకొనుటకు ఆదాము హవ్వలను కదిలించినది వారి మనస్సాక్షులలో ఉన్న దోషారోపణ (ఆది. 3:8). అపరాధభావము, ప్రజలలో దేవునితో సహవాసమును వెదకు ధైర్యమును దొంగిలిస్తుంది (యోహాను 3:20). మొదటి పత్రిక వ్రాయుటలో యోహాను ప్రధాన కారణము "దేవుని యెదుట గ్రహీతల విశ్వాసము"ను పునరుద్ధరించుట (1 యోహాను 3:21). దేవునితో ధైర్యముగా సహవసించుటకు షరతు "మన హృదయములు మనయందు దోషారోపణ చేయకుండుట." ఒక వ్యక్తి అతని/ఆమె హృదయము వారిపై దోషారోపణ చేసిన యెడల వారి దోషారోపణను బట్టి దేవునితో సహవసించుటకు భయపడతారు. దేవునితో సహవసించుటకు భయపడు ప్రజలు అనేక మంది ఇతర వ్యక్తులకు, పరిస్థితులకు భయపడతారు. కేవలము భయపెట్టు తత్వమైన జీవితపు అపోహలు, వారిని "బంధించి ఉంచు స్థితి"లోనికి నెట్టి వేస్తాయి.

పరిపక్వత చెందిన ప్రజలు తమ్మును తాము పరీక్షించుకొనుటకు దేవుడు ఇచ్చిన సామర్థ్యము కలిగి ఉన్నారు (1 కొరింథీ. 2:11; 2 కొరింథీ. 13:5). ధైర్యము కొదువైనందు వలన కలుగు బలహీనతలను గూర్చి దోషారోపణ లేకుండ క్రైస్తవులు "మన లను" మనము పరీక్షించుకొనవచ్చును. ధైర్యము అను నాణెమునకు మరొక ప్రక్క భయము ఉంటుంది. క్రైస్తవులు, భయము వలన కలుగు పాపమును గుర్తించి మనలో మనము మరియు దేవునితో ఒప్పుకొనగలరు. ధైర్యవంతులమైన వ్యక్తులము అవుటకు మన ఆత్మీయ ఎదుగుదల క్రమమునందు ఇది మొదటి మెట్టు. ఆయన వెలుగులో ఉన్న ప్రకారము మనమును వెలుగులో నడచియెడల...యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును (1 యోహాను 1:7; 5:17). కాబట్టి, మనము "దోషారోపణ నుండి స్వేచ్ఛ కలిగిన" కృప కలిగియున్నాము. తత్ఫలితముగా, మనలో మనము ప్రేమ మరియు భయముల రెండింటి స్థాయిని గుర్తించవచ్చును. ఒక దాని స్థాయి మరొక దాని స్థాయిని తెలుపుతుంది.

పరిపూర్ణమైన ప్రేమ భయమును పారద్రోలుతుంది; అయినప్పటికి, భయము ప్రేమను బయటకు తోలివేస్తుంది. భయపడు వారిని మనము అసహ్యించుకొంటాము. మన బహుమానమును వారు తీసికొంటారు అని మనము వారిని గురించి భయపడి నట్లయితే, మనం మన "క్రీస్తునందు" సహోదరులను అసహ్యించుకొంటాము - లేక వారి నుండి మనమేమి కోరుతున్నామో వారది ఇవ్వకపోయినట్లయితే, ఉదాహరణకు సహవాసము, ఘనత, మహిమ లాంటివి ఇవ్వక పోయినట్లయితే, మనము వారిని అసహ్యించుకొంటాము. మనమందరము సాంఘిక అంగీకారము, ఘనత, మహిమ కొరకు సహజ కోరిక కలిగియున్నాము. కొన్ని సందర్భములలో మన సహోదరులు మన శత్రువులు కావచ్చును. వారు మనకు విరోధముగా పాపము చేయవచ్చును. మనము ఒకరి నొకరము మిక్కటముగా ప్రేమించుకొనవలెను ఎందుకంటె "ప్రేమ అనేక పాపములు కప్పును" 1 పేతురు 4:8. దీనికి సహోదర ప్రేమ లేక అంతకంటె ఎక్కువ అవసరమైయున్నది (2 పేతురు 1:7). ఇది దేవుడు క్రీస్తు ద్వారా మనకు బయలుపరచిన నాణ్యమైన ప్రేమను కోరుతుంది (రోమా

5:6-8; 1 యోహాను 3:16). సంఘ సభ్యులలో ఇతర సభ్యుని యొక్క కోపము, భయమును జయించు అభ్యాసము, ఉద్రేక అభ్యాసము కాదు. అది మనము తీసికొనవలసిన వివేకవంతమైన నిర్ణయము. మత్తయి 18:15-17; 2 కొరింథీ. 2:10, 11; 1 యోహాను 2:9, 10 చూడండి.

1 యోహాను 2:7, 8లో యోహాను విరుద్ధమైన సందేశమును ఇస్తున్నట్లు కనిపిస్తుంది. దండాన్వయము (అర్థము)ను ఈ విధముగా చదువవచ్చును. మానవులు తనను ప్రేమించవలెనని దేవుడు మానవ జాతికి ఎల్లప్పుడూ ఆజ్ఞాపించుచున్నాడు. ఆయన మనలను ఎందుకు సృజించెను అను దానితో ప్రేమలోతైన సంబంధం కలిగి ఉంది (1 కొరింథీ. 2:6-10; రోమా 8:28-30). దేవుడు మననెందుకు సృజించెనను నది కుటుంబ సంబంధమైన విషయము (1 యోహాను 3:1-3; హెబ్రీ. 3:6). కుటుంబ మంతటికి క్షేమము కలుగునట్లు, పిల్లలు తలిదండ్రుల ఆజ్ఞలకు విధేయత చూపుతారు. మానవజాతి ఎల్లప్పుడూ దేవుని ప్రేమించరు, కాబట్టి, అనేక ఇతర ఆజ్ఞలతో పాటు ఇశ్రాయేలీయులకు చూపించుటకు మోషే కొరకు దేవుడు రాతిమీద ఆజ్ఞలు వ్రాసి ఇచ్చి నాడు. “నీ పూర్ణ హృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణ మనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెను... ఈ రెండు ఆజ్ఞలు ధర్మశాస్త్రమంతటికిని ప్రవక్తలకును ఆధారమైయున్నవి” మత్తయి 22:37-40 అని యేసు చెప్పినాడు. యాకోబు దీనిని రాజ శాసనముగా సూచించినాడు (యాకోబు 2:8). “మొదటి నుండి మీకున్న పూర్వపు ఆజ్ఞనే గాని క్రొత్త ఆజ్ఞను నేను మీకు వ్రాయుటలేదు; ఈ పూర్వపు ఆజ్ఞ మీరు వినిన వాక్యమే” 1 యోహాను 2:7 అని యోహాను దీనినే ఉద్దేశించి ఉంటాడు. “మరియు క్రొత్త ఆజ్ఞను మీకు వ్రాయుచున్నాను” అని క్రింద చెప్పినది క్రొత్తదని అతని ఉద్దేశం కావచ్చును.

ప్రేమతో, దేవుడు మనకు ఆజ్ఞలను ఇస్తాడు, అవి ఆయన మనలో సృజించిన అవసరతల కొరకు తృప్తిని కనుగొనుటలో మనకు సహాయపడతాయి. క్రైస్తవులు మన తండ్రియైన దేవుని ప్రేమిస్తాము. ఆయన మన ఆత్మలకు తండ్రి కాబట్టి, ఆయన గొప్ప ప్రేమను కురిపించినాడు. మనమాయన పిల్లలమైయుండునట్లు, ఆయన ప్రేమించినట్లుగా మనము ప్రేమించవలెనని మన కాజ్ఞాపించినాడు. “ఆయన ఆజ్ఞలను గైకొనువాడు ఆయనయందు నిలిచియుండును; ఆయన వానియందు నిలిచి యుండును; ఆయన మనయందు నిలిచియున్నాడని ఆయన మన కను గ్రహించిన ఆత్మమూలముగా తెలిసికొనుచున్నాము” 1 యోహాను 3:24. మన సొంత ఆత్మలు దేవుని దగ్గర నుండి వచ్చినవి (హెబ్రీ. 12:9). క్రైస్తవుల మనస్సాక్షులలో నుండి దోషమును తీసి వేయుట కొరకు యేసు మరణించిన తరువాత, మనతో సహవసించుటకు దేవుని సొంత పరిశు ద్ధాత్మ మన కివ్వబడెను (1 యోహాను 4:13; యోహాను 7:37-40). మానవులు దేవుని స్వరూపమందు రూపింపబడియున్నారు (యాకోబు 3:9). “మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు” మత్తయి 5:48 అలా ఉండుటకు మనకు సాధ్యత కలిగియున్నది. ఆదాము హవ్వలు నిబంధన మీరిన దగ్గర నుండి దేవుడు తన పరిశుద్ధాత్మ ద్వారా తన పిల్లలతో నివసించు టకు ఓర్పుతో ఎదురుచూస్తూఉన్నాడు. దేవునితో సమాధానపరచుటకు, మన మనస్సాక్షులలో నుండి మన దోషమును తీసివేయుటకు యేసు సిలువపై మరణించవలసి వచ్చెను. “దేవుడు వెలుగైయున్నాడు; ఆయన యందు చీకటి ఎంత మాత్రమును లేదు” 1 యోహాను 1:5. అలాంటి మన తండ్రితో క్రైస్తవులు భూమిపై ఉండగా సహవాసము కలిగి ఉంటారు. ఈ సహ వాసములో, పరిశుద్ధాత్మతో దేవుడు మనతో ఉండుట వలన దేవుని ప్రేమ యొక్క దైవ స్వభావ మును క్రైస్తవులు అభివృద్ధిపరచు కొంటారు. ఆయన దేవుడు కాదు. ఆయన దేవుని యొక్క పరిశుద్ధాత్మ. ఆయన దేవుని మనస్సు యెరిగినవాడు, అయితే ఆయన దేవుని మనస్సుకాదు (1 కొరింథీ. 2:11) “క్రీస్తునందు” అను స్థలములో పరిశుద్ధాత్మ మనలను జీవములో నడిపిస్తాడు (రోమా 8:5-10).

క్రొత్త ఆజ్ఞను గూర్చి యోహాను మాట్లాడినది, వాస్తవముగా దేవుని మానవుని ప్రేమించు రెండు పాత ఆజ్ఞలు కలుపబడి ఉన్నది. అవి పాత నిబంధనలో ధర్మశాస్త్ర గ్రంథమందు వ్రాయ బడినవి. అవిప్పుడు నూతన నిబంధనలో క్రైస్తవుల మనస్సులు, హృదయ ములపై వ్రాయబడి యున్నవి. కాబట్టి యోహాను, “చీకటి గతించుచున్నది, సత్యమైన వెలుగు ఇప్పుడు ప్రకాశించుచున్నది గనుక అది ఆయన యందును మీయందును సత్యమే” 1 యోహాను 2:8 అని వ్రాయగలిగినాడు. “మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులైయుండెదరు” మత్తయి 5:48 అను యేసు ఆజ్ఞను మనమంగీకరించవచ్చును. “నీ శత్రువులను ప్రేమించుము.” అనునది ఈ ఆజ్ఞ ఇచ్చుటకు సందర్భము. అది మన సొంత వ్యక్తిత్వ నిర్మాణమునకు తోడ్పడుతుందో లేదో చూచుటకు దానిని మనము ప్రయత్నించవలెను. క్రైస్తవులు చీకటి ప్రపంచములో వెలుగు పుత్రులైయున్నారు (ఫిలిప్పీ. 2:12-15; 1 థెస్స. 5:4-6). లోక రాజ్యము సాతాను అధీనములో ఉన్నది. ఈ విధముగా లోక జనాభాలో అధికశాతము జీవనియమములు లేకుండానే, వారి పాపములకు శుద్ధీకరణ లేకుండానే, వారిని సృజించిన దేవుని పట్ల ప్రేమ లేకుండానే వారి సహజ అవసరతల కొరకు తృప్తిని వెదకుచున్నారు. 1 యోహాను 2:15-17 చూడండి.

దేవుని భౌతిక సృష్టి యొక్క “అంత్య దినములలో” జీవించు అవకాశము క్రైస్తవులు కలిగి యున్నారు. మనము “నీతి నివసించు క్రొత్త అవకాశము క్రొత్త భూమి”యందు (2 పేతురు 3:13) మన నిత్యతండ్రితో జీవించుటకు సిద్ధపడుచున్నాము. నీతి అనగా యేసు నడచినట్లు మనము నడచుట (1 యోహాను 2:6). యేసు తన చిత్తమును దేవుని చిత్తమునకు లోబరచినాడు అది యేసు ప్రార్థనా పాఠము (మత్తయి 6:10)నందు దేవునిరాజ్యముతో పర్యాయమైయున్నది. దేవుని చిత్తము ఆయనవలె మనము ప్రేమించవలెనను ఆజ్ఞయందు తెలియజేయబడినది.

యేసు ప్రాయశ్చిత్తార్థ బలినందలి మన విశ్వాసము ద్వారా దేవుని ప్రజలమైన మనము ఇప్పుడు నీతిమంతులముగా లెక్కించబడుచున్నాము. ఈ కృప క్రియల ద్వారా పరిపూర్ణము చేయ బడిన విశ్వాసమును కోరుచున్నది. "ఆయన నీతిమంతుడై యున్నట్టు నీతిని జరిగించు ప్రతివాడును నీతిమంతుడు" 1 యోహాను 3:7 అను యోహాను మాటలలో, నూరు శాతము సంపూర్తియైన నీతి దానమును మనము కలిగియున్నాము; అయినప్పటికి, మనము నీతిని మన అభ్యాసము- అల వాటుగా చేయవలెను. దీనికి, దేవుని, సహోదరులను మరియు శత్రువులను ప్రేమించుమను దేవుని ఆజ్ఞను అంగీకరించుట అవసరమైయున్నది. ప్రేమ మన ఉద్దేశము కానట్లయితే మనము నీతిని అభ్యసించలేము. దేవునితో మన నూతన గృహము కొరకు సిద్ధపడుటలో మనము ప్రేమను, నీతిని అభ్యసించునట్లు, ఈ అంత్యదినములలో "క్రీస్తునందు" ఆత్మ సంబంధమైన ఆశీర్వాదము లన్నిటిని దేవుడు మనకు ఇచ్చియున్నాడు.

యేసు రక్తమునందలి విశ్వాసము ద్వారా ఆయన మన కిచ్చిన దేవుని నూతన నిబంధన యొక్క గ్రహింపును ధరించి, యోహాను పత్రికలు చదువుటకు మనలను మనము సిద్ధపరచుకొని యున్నాము. దేవుని ఉద్దేశములు, కృపలన్ని, యేసు రక్తము నందలి నూతన నిబంధన ద్వారా క్రైస్తవుల కొరకు నూతన నిబంధన యొక్క ప్రత్యేకతను అభినందించుటకు సహాయపడతాయి. బాప్తిస్మమునకు ముందు మన మారుమనస్సునందు మనము దానిని అంగీకరించవలెను. ఈ ప్రత్యేక సమయములో, దేవునికి మరియు మానవులకు మధ్య జరుగు ప్రతి విషయం, ఆయన నూతన నిబంధనకు సంబంధించి సరైన అవగాహనను మరియు సరైన సంబంధమును కోరుచున్నది (హెబ్రీ 8:10-12). తరువాత మరియు రాబోవు పాఠములలో, యోహాను మొదటి పత్రిక ద్వారా అతని ఆలోచనా సరళిని అనుసరించుదము. అతని భావమేమైయున్నదో మనము మరి శ్రేష్ఠముగా అర్థము చేసికొనగలము ఎందుకంటె, అతడు ఎందుకు వ్రాసియున్నాడో అర్థము చేసికొనుటకు మనము సమయము తీసికొనియున్నాము మరియు గ్రహీతలకు ఏమి తెలుసను దానిని గూర్చి మన అవగాహనను మెరుగుపరచు కొని యున్నాము.

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. క్రైస్తవులు నేర్చుకొను మూడు దశలను వివరించుము. క్రైస్తవులలో ప్రేమ, విశ్వాసము పరిపూర్ణ మవుటకు నీ జవాబు ఎలా సంబంధించి ఉంది? ఇదంతా దేవుని నూతన నిబంధనకు ఎలా సంబంధించి ఉంటుంది? "ఆజ్ఞ" అని యోహాను వాడిన మాట, ప్రేమ, విశ్వాసము పరిపూర్ణత కొరకు ఎలాంటి అర్థాన్ని కలిగి యున్నది?
2. సహోదరి, సహోదరులను ప్రేమించమను యేసు ఆజ్ఞ, ప్రేమ కార్యము జరిగించుటకు నిమ్న స్థాయి సవాలు అయితే, శత్రువులను ప్రేమించుమను ఆయన ఆజ్ఞ పై స్థాయిగల సవాలు అవుతుందని వివరించుము. ఈ ప్రత్యేక స్థాయి గల ప్రేమ అవుటకు, ప్రేమకు "మధ్యస్థస్థాయి" గల ఇతర సవాలులను ఇమ్ము.
3. 1 యోహాను 5:1, 2లో అతడు చేసిన దానిని గూర్చి యోహాను చెప్పుటకు న్యాయ బద్ధముగా ఉన్నట్లు ఎందుకు కనిపిస్తుంది? ఈ చర్చనందు సమాధాన మివ్వదగు మరి కొన్ని ప్రశ్నలు: మనమెందుకు ప్రేమించవలెను? మనలో అత్యధి కులము తలిదండ్రులను ఎందుకు ప్రేమి స్తాము? దేవుని ప్రేమించుట ఎప్పుడు ప్రారంభి స్తాము?
4. "పరిపూర్ణమైన ప్రేమ" మరియు క్రైస్తవునిలోని భయమునకు మధ్య యోహాను కలిపిన సంబంధ మును కలుపుము. పరిపూర్ణ ప్రేమను వివరించుము. వ్యతిరేక రకముల ఉద్రేక వైఖరుల కొరకు భయము, ప్రేమ ఎలా వేరుపోసుకొంటాయి? క్రైస్తవుల సొంత ప్రేమ, భయము; వారి వ్యక్తిగత స్థాయిలో ప్రేమ, భయములను వివరించుటకు ఎలా వారి సమాచారమవుతాయి?
5. ప్రేమించమను పాత ఆజ్ఞ క్రైస్తవులలో క్రొత్త ఆజ్ఞ ఎలా అయినది? "అది ఆయన యందును మీ యందును సత్యమే" 1 యోహాను 2:8 అను యోహాను క్రమ మును నెరవేర్చుటలో యేసు రక్తము మరియు పరిశుద్ధాత్ముని పాత్ర ఎలా పని జేస్తాయి? ఈ అంత్య దినముల కాలములో క్రైస్తవులుగా ఉండుటను గూర్చి శ్రేష్టమైనదేమిటి? హెబ్రీ. 8:10-12లో వ్రాయబడిన నూతన నిబంధన యొక్క మూడు విషయములు చేయుట దేవునికి ఎలా సాధ్యమవుతుంది? ఇది క్రీస్తు నందు వాస్తవము అయితే, ముందటి తరములలో ఇది సాధ్యపడలేదు.